క్లుప్తంగా

సిద్ధం సభ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

కనిగిరి రూరల్: బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగిన సిద్ధం సభకు కనిగిరి ప్రాంతం నుంచి పార్టీ శ్రేణులు భారీగా హాజరై జయప్రదం చేసినందుకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీతో పాటు, ఆరు మండలాల నుంచి బస్సుల్లో, ఇతర వాహనాల్లో వేలాది మంది తరలివచ్చారన్నారు. సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన దిశ, నిర్దేశాన్ని పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు.

14న మండల సమావేశం

వలేటివారిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 14న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రషీక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పానుగోటి మౌనిక అధ్యక్షతన సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలస్థాయి అధికారులు, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని కోరారు.

నేడు ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని బోయమడుగుల సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్యశిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని డాక్టర్ ఎస్.మురళి తెలిపారు. వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న సెక్టార్ అధికారి హరిబాబు

జరుగుమల్లి: ప్రతి ఓటరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ అధికారి హరిబాబు సూచించారు. మండల పరిధిలోని చింతలపాలెం, దావగూడూరు గ్రామాల్లో ఓటర్లకు ఈవీఎం, వీవీ ప్యాట్‌పై సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణయ్య, వీఆర్వోలు చైతన్య, వాసవి, నెహేమియా, ఓటర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ



ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఏపీఓ

హనుమంతునిపాడు: మండలంలోని దాసరిపల్లిలో ఉపాధి హామీ పనులను ఏపీఓ కె.వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. ముందుగా కూలీల మస్టర్లు, చేస్తున్న పనిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. కొలతల ప్రకారమే కూలీల బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న వారికి పని లేదనకుండా కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీఏ తిరుపతమ్మ, క్షేత్ర సహాయకులు శ్రీనివాసులు ఉన్నారు.

నారాయణస్వామి ఆలయానికి స్థల దానం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి కోవిలంపాడు గ్రామానికి చెందిన దాతలు ఆలయ సమీపాన ఉన్న తమ 32 సెంట్ల స్థలాన్ని దానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయానికి ఇచ్చే స్థలానికి చెందిన ధ్రువీకరణ పత్రాలను దాతలు శివరామ సుబ్బమ్మ, నారాయణరెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రవల్లిక, నిఖిల్‌రెడ్డిలు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబులకు అందజేశారు. వారిని చైర్మన్, ఈఓ సన్మానించి స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మ, కొమ్మినేని వెంకటరావు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

'భవిత' విద్యార్థులకు నాణ్యమైన విద్య

జరుగుమల్లి: భవిత కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని రాష్ట్ర సహిత విద్యా పరిశీలకులు మల్లికార్జునరావు సూచించారు. జరుగుమల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(జనరల్)లో భవిత కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. రికార్డులు పరిశీలించి, విద్యార్థులపై శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ రమేష్, ప్రత్యేక ఉపాధ్యాయులు బి.నరసింగరావు, సంజీవరావు, ఎస్.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మహానేత ఆశయాలకనుగుణంగా పాలన



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటకతిరుపతిరెడ్డి.



వైఎస్సార్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, చైర్మన్ గఫార్, పార్టీ శ్రేణులు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని కనిగిరి ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని 7వ వార్డు కొత్తూరులో కౌన్సిలర్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత శ్రీరాం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే బుర్రా ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా.. మరో అడుగు ముందుకు వేసి నవరత్నాల పథకాలతో పేద వర్గాల కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. తొలుత పార్టీ జెండాను ఎమ్మెల్యే బుర్రా, స్థానిక కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరాంరెడ్డి, చైర్మన్ గఫార్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, సీఎస్‌పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, గంగసాని హుస్సేన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాదర్ బాషా, ఎస్కే జిలానీ, స్థానిక నాయకులు తమ్మినేని బొబ్బిరెడ్డి, తాళ్ల వెంకటరెడ్డి, తమ్మినేని పాలరామచంద్రారెడ్డి, టి.కృష్ణారెడ్డి, మణి, మంగమ్మ, ఆదిలక్ష్మమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కొత్తూరులోని వైఎస్సార్ విగ్రహావిష్కరణలో జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపీపీలను కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరాంరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు దేవకి సత్యావతి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీ హరిరెడ్డి, చిలకల శివరామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

54 మందికి సీఎం సహాయ నిధి మంజూరు

- నేడు మంత్రి సురేష్ చేతులమీదుగా అందజేత

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపి నియోజకవర్గంలో వైద్యం కోసం వ్యక్తిగతంగా నగదు ఖర్చు పెట్టి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న 54 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతులమీదుగా సింగరాయకొండ పార్టీ కార్యాలయంలో మంగళవారం చెక్కులు అందజేయనున్నారు. ఇప్పటి వరకు నాలుగు విడతలుగా 68 మందికి ఆర్థిక సహాయం అందించినట్లు మంత్రి కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు. తాజాగా మరో 54 మందికి రూ.31.25 లక్షలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 122 మందికి సీఎం సహాయ నిధి కింద రూ.1.15 కోట్లు అందించినట్లవుతుందని తెలిపారు.

జగన్ పాలన ఓ స్వర్ణయుగం

- వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మానుగుంట



వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కందుకూరు రూరల్: రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనని, ఎవరితోనూ పొత్తులు లేకుండా నిబద్ధతతో పాలన అందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించిన ప్రతిపక్షాలు..ఇప్పుడు అధికారంలోకి వస్తే ఆ పథకాలన్నింటినీ అమలు చేస్తామని చెబుతున్నాయనంటే జగన్‌మోహన్‌రెడ్డి ఎంత ప్రతిష్టాత్మకంగా ఆ పథకాలు అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. కరోనా సమయంలో ఒక్క పథకాన్ని ఆపకుండా సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారులకు అందజేశారని కొనియాడారు. మహిళల ఆర్థిక శక్తిని పెంచేందుకు ఇలాంటి గొప్ప పథకాలు ప్రవేశపెట్టడాన్ని కొనియాడారు. మేలు జరిగితేనే ఓటు వేయండని చెప్పే ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం, అర్బన్ పరిధిలో మొత్తం 4232 మందికి రూ.7,93,50,000 చెక్కులను మండల సమాఖ్య సభ్యులకు అందజేశారు. ఇన్‌చార్జి ఏరియా కో ఆర్డినేటర్, ఏపీఎం టి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షుడు మెండా నారాయణ, కార్యదర్శి కె.జయమ్మ, ఆర్పీలు పాల్గొన్నారు.

లింగసముద్రం: స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చేయూత చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేయనున్నట్లు ఏపీఎం సింహాద్రిరావు తెలిపారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు హాజరుకావాలని ఏపీఎం కోరారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, నేతలు

కనిగిరి రూరల్: నవరత్నాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. పార్టీల కతీతంగా అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ నన్నారు. టీడీపీ పాలనలో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాల దక్కేవని గుర్తు చేశారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, రామనబోయిన శ్రీనివాసుల యాదవ్, న్యాయవాది మద్దిబోయిన విద్యా యాదవ్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఎస్కే షాహీద్, పెద్ద రసూల్, పి వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 12న మంగళవారం ఉదయం 9.30 గంటలకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ జెండా ఆవిష్కరణ చేస్తారని, అనంతరం చెక్‌పోస్టు వద్ద, గార్లపేట రోడ్డులోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పిస్తారని తెలిపారు. వేడుకల్లో పట్టణ, మండల మున్సిపల్ చైర్మన్‌లు, ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల డైరక్టర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

నేడు బింగినపల్లిలో 'పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం'

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలో మంగళవారం పలు కార్యక్రమాల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవి కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కందుకూరు రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం, అనంతరం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం, మధ్యాహ్నం 11 గంటలకు గంజి కళ్యాణ మండపంలో దళిత ఆత్మీయ సమావేశం, మధ్యాహ్నం 3 గంటలకు బింగినపల్లిలో పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ సీపీలో ఎలాంటి గ్రూపుల్లేవు

- వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల స్పష్టీకరణ
- ఆపరేషన్ చేయించుకున్నందున సిద్ధం సభకు వెళ్లలేదని వెల్లడి



మాట్లాడుతున్న డాక్టర్ బత్తుల

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలం వైఎస్సార్ సీపీలో ఎటువంటి గ్రూపులు లేవని, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నాయకత్వంలో అంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని ఆ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బత్తుల, ఆయన వర్గీయులు సిద్ధం సభకు దూరంగా ఉన్నారంటూ ఎల్లో మీడియాలో ప్రచురించిన కథనంపై డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి స్పందించారు. సింగరాయకొండలోని డాక్టర్ శివరామిరెడ్డి ఆస్పత్రి వద్ద విలేకరులతో మాట్లాడారు. తాను ఇటీవల ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నానని, ఆ కారణంగానే సభకు వెళ్లలేదని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా మంత్రి సురేష్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మండలంలో గ్రూపుల సమస్య తొలగిందన్నారు. రానున్న ఎన్నికల్లో 10 వేల ఓట్ల మెజారిటీతో మంత్రి సురేష్ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

- మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్



ఇంటి పట్టాల కన్వేయన్స్ డీడ్లను పంపిణీ చేస్తున్న చైర్మన్ గఫార్, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందచేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయంలో 13వ వార్డుకు చెందిన 58 మంది జగనన్న లేఅవుట్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కన్వేయన్స్ డీడ్లను సోమవారం అందచేశారు. అనంతరం 13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ 20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. జగనన్న అందచేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కన్వేయన్స్ డీడ్ల వలన భవిష్యత్లో లబ్ధిదారునికి పూర్తి హక్కులు వస్తాయని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఖాజా, అడ్మిన్ గోనా క్వీని, వీఆర్వో గాయం ప్రసాద్‌రెడ్డి, నాయకులు గుడిపాటి నాయబ్ రసూల్, సయ్యద్ నాయబ్, ఎస్కే చాంద, సమద్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా వాహన తనిఖీలు



టంగుటూరు టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న డీఎస్పీ కిషోర్ బాబు

టంగుటూరు: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో భారీ మొత్తంలో నగదును తరలించే వారు కచ్చితంగా సరైన పత్రాలు చూపాలని ఒంగోలు డీఎస్పీ కిషోర్ బాబు స్పష్టం చేశారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో వాహన తనిఖీల తీరును డీఎస్పీ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీగా నగదు, అక్రమ మద్యం రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ సభ్యత్వానికి నైపుణ్యాతా పరీక్షలు



సొసైటీకోసం చేపల వేటలో అర్హతా నైపుణ్య పరీక్ష నిర్వహిస్తున్న ఫిషరీస్ ఏడీ ఉషాకిరణ్

పామూరు: మండలంలోని నుచ్చుపొద ఫిషరీస్ సొసైటీలో జాలర్లుగా సభ్యత్వం పొందేందుకు అర్హత కోసం 5 రకాల ప్రావీణ్యతా పరీక్షలు ప్రారంభించినట్లు మత్స్యశాఖ ఏడీ అత్తోట ఉషా కిరణ్ తెలిపారు. మండలంలోని మోపాడు రిజర్వాయర్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో నుచ్చుపొద ఫిషరీస్ సొసైటీలో జాలర్లుగా సభ్యత్వం పొందేందుకు దరఖాస్తు చేసుకున్న 180 మందికి విసురుడు వల, లాగుడు వల, కండెల వల, ఈతకొట్టుట, వల చింపుకట్టుట(మరమ్మతులు) మొదలైన 5 రకాల ప్రవీణ్యతా పరీక్షలను ఆమె ప్రారంభించి, నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం ఎఫ్‌డీఓ అబ్జర్వర్ ఎ.పాట్టియ్యతో కలిసి క్షేత్రస్థాయిలో వాటిని పర్యవేక్షించారు. సొసైటీ పరిధిలో మొత్తం ఒక రిజర్వాయర్, 7 చెరువుల పరిధిలో 550 హెక్టార్లు ఉండగా హెక్టార్‌కు ఒకరు వంతున సభ్యులను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం 40 మంది సభ్యులు ఉండగా ఇప్పుడు 180 మందికి నైపుణ్యతా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెలిగండ్ల ఎస్సై మణిపాటి శివ, కనిగిరి సబ్‌డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్, కనిగిరి ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ జి.రాము, ఫిషరీస్ అసిస్టెంట్ పోలు శ్రీనివాసరెడ్డి, ఏపీ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా బెస్తసంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓగూరి ఏడుకొండలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ పాట్లూరి లక్ష్మయ్య, ఓగూరి నరసింహారావు, మత్స్యకారులు పాల్గొన్నారు.

స్పెల్‌బీ విజేతలు తిమ్మరాజుపల్లె విద్యార్థులు



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న ఎంఈఓ, దాతలు

సీఎస్‌పురం(పామూరు): స్పెల్‌బీ పోటీలు విద్యార్థులకు ఆంగ్లభాషపై ఉన్న ప్రావీణ్యాన్ని వెలికితీస్తాయని ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం షేక్.చాంద్‌బాషా అధ్యక్షతన ఇంగ్లిష్‌లో మండలస్థాయి స్పెల్‌బీ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమాజంలో విద్య, ఉద్యోగాల్లో పోటీని తట్టుకునేందుకు ఆంగ్లంపై పట్టు ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి మాతృబాషతో పాటు ఆంగ్లంపై పూర్తిస్థాయిలో పట్టుసాధించాలన్నారు. స్పెల్‌బీ పోటీల్లో మండలంలోని 11 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, 2 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెల్‌బీ పోటీల్లో తిమ్మరాజుపల్లె ఎస్‌వీవీ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. ద్వితీయస్థానంలో ఎంపీయుపీఎస్ చెన్నపునాయునిపల్లె విద్యార్థులు, తృతీయస్థానంలో ఎంపీయుపీఎస్ గుంతచెన్నంపల్లి విద్యార్థులు, కన్సోలేషన్ బహుమతిగా సి.నాగులవరం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు నిలిచారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను యనమల నాగరాజు, తృతుయ బహుమతి కె.లక్ష్మి, కన్సోలేషన్ బహుమతిని పీఎంసీ చైర్మన్ రజాక్, మెడల్స్, మెమెంటో, ప్రసంశాపత్రాలను నవోదయ హ్యూమన్‌రైట్స్ అధ్యక్షుడు డాక్టర్ షేక్.గౌస్ ఎంఈఓ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. సర్పంచ్ యనమల పెద్ద సుబ్బయ్య, డి.చెన్నకేశవులు, డి.నారాయణ, బీటీఏ నాయకులు ఆంథోని, షరీఫ్, దుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా అడవి పేరంటాళమ్మ తిరునాళ్ల



వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ



ప్రత్యేక అలంకరణలో అడవి పేరంటాళమ్మ

పీసీపల్లి: మండల పరిధిలోని మురుగమ్మి, నేరేడుపల్లి గ్రామాల్లో అడవి పేరంటాలమ్మ తల్లి తిరునాళ్ల సోమవారం ఘనంగా నిర్వహించారు. నేరేడుపల్లి గ్రామంలో వెలసిన పేరంటాలమ్మకు ఘనంగా కుంకుమపూజలు చేశారు. భక్తులు ప్రాతఃకాలము నుంచే వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదానం చేశారు. ఏర్పాట్లను ఎర్రంరెడ్డి బాలనాగిరెడ్డి, సంగలి యలమందారెడ్డి, సంగలి కోటిలింగం తదితరులు పర్యవేక్షించారు. మురుగమ్మిలోని అడవిలోని పేరంటాలమ్మకు కూడా తిరునాళ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా చీమల బ్రహ్మరెడ్డి, చీమల వెంకటరెడ్డి, శివారెడ్డి, గ్రామస్తుల సహకారంతో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు వైఎస్సార్ చేయూత పంపిణీ

వలేటివారిపాలెం: వైఎస్సార్ చేయూత నాల్గవ విడత పంపిణీ కార్యక్రమం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఏపీఎం చిన్నబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

పృథులగిరి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



రహదారి పనులను పరిశీలిస్తున్న కుప్పం ప్రసాద్, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మర్రిపూడి: జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనృసింహ స్వామి కొండ తారురోడ్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకరెడ్డి సోమవారం పరిశీలించారు. మర్రిపూడి నుంచి మెట్లమార్గం మీదుగా యానాది కాలనీ వరకు 10.95 కిలోమీటర్లు పొడవున రూ. 8.50 కోట్ల ఆర్డీఎఫ్ నిధులతో రహదారి నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 24న పృథులగిరి తిరునాళ్ల నాటికి పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ మధు తెలిపారు. ముందుగా ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుప్పం కొల్లారావు, సర్పంచ్ కదిరి భాస్కర్, ఈఓ శ్రీనివాసరావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, వేంపాటి పోలిరెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఈ.రవిప్రసాద్, బీఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.P. No.[illegible]/20[illegible]

1. దారం అనురాధ వగైరా ..పిటీషనర్లు/వాది

వర్సెస్

1.ఏకాంబరం అంజమ్మ వగైరా ......రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు,

R1. ఏకాంబరం అంజమ్మ W/o.నరసింహారావు

R2. ఏకాంబరం మహేష్ బాబు S/o.నరసింహారావు

R3. ఏకాంబరం సురేష్ బాబు S/o.నరసింహారావు

R1 & R3 నివాసం డోర్ 22-6-1, నాంచారమ్మ కాలనీ, 30వ వార్డ్, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, నెల్లూరు జిల్లా.

పై నెంబర్ పిటీషన్‌లో మీరు ప్రతివాదులుగా వున్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు పిటీషను నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను తేది. 19.03.2024కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం గ.10.30 ని.లకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది. 19.03.2024

Ch.హరికృష్ణ, న్యాయవాది, కందుకూరు.

దావా సమను

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S. 24/2022

Between

కొల్లా సువర్ణకుమారి... వాది

వర్సెస్

శిఖాకొల్లి రాఘవ బాబా రమేష్‌చంద్ర ..ప్రతివాది

To,

శిఖాకొల్లి రాఘవ బాబా రమేష్‌చంద్ర, S/o.లేటు సుబ్బారావు, R/o శింగరాయకొండ గ్రామం, శింగరాయకొండ మండలం, కందుకూరు D.M.C. ప్రకాశం జిల్లా.

పై కోర్టు నందు వాది ఫైంట్ పరిహారం నిమిత్తం, మీపై దావా దాఖలు చేయగ, సదరు దావాలో మీ హాజరు నిమిత్తం వాయిదా ది.02.04.2024. కావున మీరు పై కోర్టు వారి యెదుట వాయిదా తేది.02.04.2024 ఉదయం గం.10.30 ని॥లకు, స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుప కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడును. ఇందుమూలంగా తెలియచేయడమైనది.

వాయిదా తేది.02.04.2024

కందుకూరు. తేది: 12.03.2024

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పోతిని సురేంద్ర, ఉండవల్లి వెంకటసుబ్బారావు వాదితరుపు అడ్వకేట్స్, కందుకూరు.
